

# "స్ఫూర్తి ప్రదాత"కు నీరాజనం





శ్రీ బైర్రాజు సత్యనారాయణ రాజుగారు
ఆయన నివాసమైన 'రాజేశ్వరీ నిలయం' ముందు
జీవిత భాగస్వామితో



ఎందరో జీవితాలలో వెలుగును ప్రసాదించిన **శ్రీ భైర్రాజు సత్యనారాయణరాజు గారు** కోటి కాంతుల వెలుగులతో వెలిగిన కాంతిమూర్తి కనుమరుగయ్యారంటే ఆయన మిత్రులకూ, ఆప్తులకూ, సహచరులకు నమ్మశక్యంగా లేదు ...

సత్యనారాయణరాజుగారు భౌతికంగా దూరమైనా ఆయన స్మృతులను పదిలపరుచుకొనేందుకు జీడిమెట్ల, కొంపల్లె పరిసర ప్రాంతాలలోని ఆయన మిత్రులు, ఆప్తులు, సహచరులు మరియు రైతు సోదరులు







ఆయనను చిరకాలం గుర్తుంచుకొనే రీతిలో కొన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు.

ఆ ఆప్తుల కలల నిజరూపమే, ఈనాటి "గ్రీన్‌లాండ్స్ కల్చరల్ అసోసియేషన్" భవనము, ఆవరణను **బైర్రాజు సత్యనారాయణరాజు ప్రాంగణంగా** తీర్చి దిద్దటం మరియు ఆ స్ఫూర్తిదాత **కాంశ్య విగ్రహాన్ని** ఆ ప్రాంగణంలో ఆవిష్కరించుకోవడం ఆయనపైనున్న ప్రేమ, గౌరవం, కృతజ్ఞతాభావాలకు నిదర్శనం.

బైర్రాజు సత్యనారాయణరాజు గారి విగ్రహాన్ని ఆయన పుట్టిన రోజైన "విజయదశమి"నాడు ఆవిష్కరించుకోవడం అందరికి చాలా ఆనందదాయకం. భావి తరాలకు స్ఫూర్తిగా ఉండేలా గ్రీన్‌లాండ్స్ కల్చరల్ అసోసియేషన్ పలు కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పించింది. ఈ కార్యక్రమాలకు బైర్రాజు సత్యనారాయణరాజు గారి కుటుంబ సభ్యులు అన్నివిధాలా చేయూతనందిస్తున్నారు. బైర్రాజు సత్య నారాయణ రాజుగారి మధురస్వప్నమైన 'గ్రీన్ లాండ్స్ కల్చరల్ అసోసియేషన్' భవనము మరియు ఆ క్యాంపస్ ఇకపై ఆయన పేరుమీద ప్రాంగణంగా మారటం అందరికి ఆనందదాయకం.

ఆయన జ్ఞాపకాల నిలయమైన ఈ ప్రాంగణం పలు సామాజిక సేవలకు, సంస్కృతిక సేవా కార్యకలాపాలకు ఒక ప్రముఖ కేంద్రంగా బాసిల్లనున్నది. భైర్రాజు సత్యనారాయణరాజుగారు రైతుగా వ్యవసాయం చేసినా పారిశ్రామిక వేత్తగా అనేక కార్యకలాపాలు చేపట్టినా సమాజ శ్రేయస్సుకే అధిక ప్రాధాన్యత నిచ్చారు.



స్వేదం చిందించి మట్టినుంచి బంగారం పండించిన రైతు ఆయన. కేవలం వ్యవసాయానికే పరిమితం కాకుండా నిర్మాణ రంగంలోను, భారీ ప్రాజెక్టుల రూపకల్పనలో తనదైన ముద్ర వేశారు.



కొండంత కీర్తిని మిగిల్చి వెళ్లిన భైర్రాజు సత్యనారాయణరాజుగారు అల వోకగా రాత్రికి రాత్రికే గొప్పవాడైన వ్యక్తి కాదు. ఆయన ఈ వేళ ఎందరో రైతులకు, పారిశ్రామిక వేత్తలకు మార్గదర్శిగా, దార్శనికునిగా మారారంటే దాని వెనక కఠోర శ్రమ ఉన్నది. సాహసం చేయుటం అందరికి కుదరని పని. కానీ, అందరి కన్నా ముందుగా సాహసం చేసి అడుగు ముందుకు వేయడం వల్లనే సత్యనారా యణరాజుగారు అద్భుత ఫలితాలు సాధిం












చారు. భిన్నమైన ఆలోచనలు చేయడం, అలాగే భిన్నమైన మార్గంలో ప్రయాణించడం వల్లనే ఆయనను అంతటి వాడయ్యారు. ఏ దశలోనూ వెనుకంజ వేయని తత్వం ఆయన సొంతం. సత్యనారాయణరాజు గారి జీవితమే ప్రయోగాలకు సాహసాలకు పుట్టినిల్లు. ఆయనలో అణువణువు అన్వేషణా దృష్టి నిండి ఉండేది. దాని వల్లనే తన స్వగ్రామం గరగపర్రుతో పెనవేసుకున్న ఆత్మీయ బంధాలు సైతం పక్కన పెట్టి జీవిత ప్రయాణం మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఎన్నో మజిలీ లను అధిగమించారు. ఎన్నో మైలురాళ్లను దాటారు. అద్భుత ఫలితాలను సాధించారు. బైర్రాజు సత్యనారాయణరాజు గారు ముందుచూపున్న మహామనిషి. ఉన్నత చదువులు చదువకపోయినా **జీవితం** అనే పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివారు. అనుభవాలను పండించుకున్నారు. ఆయన నిత్య కృషీవలుడు, నిగర్వి. తన జీవితంలో అధిరోహించని శిఖరం లేదు. బైర్రాజు సత్యనారాయణరాజు గారు కీర్తి శేషులైన తరువాత ఆయన స్ఫూర్తిని కొనసాగించేందుకుగాను ఆయన కుమారులు గ్రామీణ జీవన ప్రమాణాలను పెంచే ధ్యేయంతో నెలకొల్పిన "బైర్రాజు ఫౌండేషన్" భారతదేశంలోనే అగ్రగామి సామాజిక, సేవా సంస్థగా విలసిల్లుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లోను, వివిధ జిల్లాలలో 114 గ్రామాలను దత్తత తీసుకుని ఆ ప్రాంతాలలో కనీసం సదుపాయాలు కల్పించడం, విద్య, వైద్య, ఆరోగ్య సేవలు పేద ప్రజలకు అందిస్తుండడంవల్ల ఫౌండేషన్ ప్రతిష్ట ఇనుమడిస్తున్నది.

"భైర్రాజు ఫౌండేషన్" ఇప్పటికే ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా దాదాపు ఐదు లక్షల మందికి పైగా ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలనందించారు.


భైర్రాజు ఫౌండేషన్ కేవలం వైద్య, ఆరోగ్య సేవాకార్యక్రమాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలలో విద్యను ప్రోత్సహించడం, పచ్చదనం పరిశుభ్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత నిస్తూ అనేక కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా ఫౌండేషన్ విస్తరించిన అన్ని గ్రామాలకు ప్రత్యేకంగా రూపొందించిన రిక్షాలను సమకూర్చి, చెత్తను తొలగించే కార్యక్రమాలను అమలు చేయడంతోపాటు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందచేస్తూ తద్వారా గ్రామాలలో పరిశుభ్రమైన వాతవరణాన్ని కల్పించేందుకు చేయూత నిస్తుండడం నిజంగా హర్షణీయం. అంతేకాకుండా, పల్లెసీమల్లో వృత్తినైపుణ్యాన్ని పెంపొందించేందుకు వృత్తికళాకారులను, సామాజిక సేవాకార్యక్రమాలను చేపడుతున్నవారిని ప్రోత్సహించ డంకోసం "ప్రతిభ" కు అవార్డులను నెలకొల్పి ఆయా రంగాలలోను వ్యక్తులను ఉత్తేజితులను చేస్తున్నారు. గ్రామాలలో సామాజిక కార్యకలాపాలపట్ల ఆసక్తి గల వ్యక్తులతో కులాలకు అతీతంగా కమిటీలను ఏర్పాటు చేసి వారికి సమాజ సేవలో భాగస్వామ్యం కల్పించ డంలో ఫౌండేషన్ క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. సంస్థ ప్రధాన కార్యాలయం హైదరాబాదులోని జీడిమెట్లలో ఫౌండేషన్ పురోభివృద్ధి కోసం ఆధునిక పరిజ్ఞానంతోకూడిన కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. అదే విధంగా















స్వచ్ఛంద కార్యకర్తలకు, ఉద్యోగులకు, వైద్యులకు సేవా రంగాలలో శిక్షణ నిచ్చేందుకుగాను పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆధునిక శిక్షణా కేంద్రాన్ని స్థాపించారు.

మహనీయుడు బైర్రాజు సత్యనారాయణరాజు పేరున వెలసిన ఈ ఫౌండేషన్ రాష్ట్రానికే తలమానికంగా మారుతున్నది. ఫౌండేషన్ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి. బైర్రాజు సత్యనారాయణరాజు గారిని చిరస్మరణీయంగా గుర్తించుకోవడానికి ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయి. ఈ కార్యక్రమాలు స్వర్గీయ సత్యనారాయణరాజుగారిని **"సజీవంగా"** ఉంచుతున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. కాగా భర్తకు తగ్గ అర్ధాంగిగా శ్రీమతి బైర్రాజు అప్పల నర్సమ్మగారు సేవా కార్యక్రమాలలో తమవంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తూ అనేకమంది పేద ప్రజలకు శస్త్రచికిత్సలకోసం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ మహిళా సమాజానికే ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. ప్రతిష్ఠాత్మకమైన "సత్యం" సంస్థలను దిగ్విజయంగా పురోగతిలో నడిపిస్తున్న బైర్రాజు సత్యనారాయణరాజు గారి కుమారులు **రామలింగరాజు, సూర్యనారాయణరాజు, రామరాజు**లు వారి తండ్రి స్మృతికి చిహ్నంగా స్థాపించిన **"బైర్రాజు ఫౌండేషన్"** సంస్థద్వారా వారి తండ్రిగారి కీర్తిప్రతిష్ఠలను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చారు.

స్వర్గీయ బైర్రాజు సత్యనారాయణరాజుగారు చరితార్థుడు. అజరామరుడు. అందరి గుండెల్లో ఆయన చిరకాలం నిలిచిపోతారు.

## బైర్రాజు ఫౌండేషన్ ఆవిర్భావం... కార్యక్రమ రూపంలో ముందడుగు...

















స్వర్గీయ శ్రీ బైర్రాజు సత్యనారాయణ రాజుగారి ప్రథమ వర్ధంతి సందర్భంగా
వారి కుటుంబ సభ్యుల నీరాజనం...









శ్రీ బైర్రాజు రామలింగరాజుగారు తండ్రికి నీరాజనం...

స్వర్గీయ బైర్రాజు సత్యనారాయణరాజు ప్రాంగణ ప్రారంభోత్సవం మరియు విగ్రహావిష్కరణ
మహోత్సవ ఆహ్వాన కమిటీ విడుదల చేసిన ప్రత్యేక సంచిక - 15.10.2002